## గౌరవనీయమైన న్యాయమూర్తి డాక్టర్ బి శివ శంకర రావు

## ఎం.ఎ.సి.ఎమ్.ఎ.నెంబరు. 110-2005

**తీర్పు:**

మోటార్ ఏక్సిడెంట్స్ క్లైయిమ్స్ ట్రిబ్యునల్ గౌరవ అధ్యక్షుడు -కమ్-నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి , కర్నూల్, (క్లుప్తంగా ట్రిబ్యునల్ ) రూ.1,50,000/- (లక్షా యాభైవేల రూపాయలు మాత్రమే క్లైయిమ్ )కు విరుద్ధముగా , తేది.11-03-2004 ఎమ్ .వి.ఓ.పి.నెంబరు. 848/2002 నందు రూ .23,232/-పరిహారము ఉత్తర్వు /అవార్డు వలన, వ్యధితుడైన గాయపడిన /క్లెయిమ్ దారుడు , *మోటార్ వాహన ఏక్సిడెంట్స్* చట్టము , 1988, సెక్షన్ 166 (క్లుప్తంగా చట్టము) క్రింద క్లెయిమ్ పిటిషనులో పరిహారము పెంపును ప్రార్ధించుచూ, ఈ అప్పీలును దాఖలు చేసెను.

2. అప్పీలుదారుని గౌరవ న్యాయవాది శ్రీ .ఎ.జయ శంకర రెడ్డి , రెండవ ప్రతివాది – నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క స్టాండింగ్ కౌన్సిల్ శ్రీ .టి.రాములు వాదనలు వినినాము .మొదటి ప్రతివాది -నేరవాహన యజమానిపై నోటీసు సర్వీసు నుండి మినహాయించబడినది .ఈ సందర్భములో ఎమ్ .చక్రధర రావు మరియు వై .బాబురావు 1 నందు, ఈ కోర్టు ద్విసభ్య ధర్మాసనము , పేరా 12లో, క్లెయిమ్ మెంట్ దాఖలు చేసిన అప్పీలులో , నేర వాహన – యజమాని **గైర్హాజరీలో చట్టబద్ధమైన ఇన్సూరెన్స్ కంపెనీ**[1] యొక్క బాధ్యతను పరిష్కరించ వచ్చును . మరియు నిర్వహింపవచ్చునని, చట్టబద్ధమైన బాధ్యతను నిర్ణయించుటకు , దావా దశలో యజమాని యొక్క హాజరీ ,న్యూఇండియా అస్సురెన్స్ కంపెనీ లిమిటెడ్ మరియు వి .హరిజన బాబక్క 2 కేసులో నిర్ణయించినట్లుగా అవసరము లేదు .జి. అరవింద్ కుమార్ మరియు వి. ఎం.డి. సాదత్ అలీ 3లో ఇది ఆమోదముతో ఉదహరించబడినది . అందువలన , వాహన యజమానిని భీమా సంస్థకు వ్యతిరేకంగా సహ ప్రతివాదిగా చేర్చకుండా **అప్పీలు నిర్వహించబడదను వాదన నిలువ జాలదు , తద్వారా**

[1] 2001(1)ALT 495 DB

**దానిని విచారణకు** [2] తీసుకొనవచ్చును .అప్పీలు లో సౌలభ్యం కోసం పార్టీలను ట్రిబ్యునల్ ముందు చూపించిన క్రమములోనే ఇక ముందు కూడా సూచించబడుదురు. [3]

3. ట్రిబ్యునలు అవార్డు చట్టమునకు , సాక్ష్యము యొక్క బలిమి , మరియు కేసు యొక్క సంభావ్యతకు విరుద్ధమనియు పరిహారము పరిమాణము ఇచ్చుటలో పొరపాటు నిర్ణయమునకు వచ్చుటలో తప్పు చేసినదనియు , గాయముల స్వభావము, నొప్పి మరియు దాని వలన బాధను అనుభవించుట , తీసుకున్న చికిత్స మరియు దానికి గాను జరిగిన వ్యయముల కారణముగా క్లెయిమ్ చేయబడిన , మరియు ప్రార్థించిన దానిని అనుమతించుటకు బదులుగా చాలా స్వల్ప పరిహారము ఇవ్వబడినదనియు అందువలన కోరినట్లు పెంచుట ద్వారా , పూర్తి పరిహారము ప్రధానము చేయుచూ, అప్పీలును అనుకూలముగా పరిష్కరించవలెనని అప్పీలులోని క్లుప్తముగా వ్యాజ్య ఆధారములపై ప్రతి వాదనలు.

*4) ఇప్పుడు అప్పీలులో పరిశీలన కోసం తలెత్తు అంశములు :*

1. *1. ట్రిబ్యునలు ప్రధానము చేసిన పరిహారము న్యాయమైనదేనా , మరియు అప్పీలులో సవాలు చేయబడిన అవార్డు విషయంలో ఈ కోర్టులో జోక్యము అవసరమైనదా , అలా ఐతే , న్యాయమైన నష్టపరిహారము కొరకు ఎంత నష్టపరిహారము పెంచవలెను మరియు ఎంత శాతము వడ్డీతో పరిహారమును పెంచవలెను ?*

2. *2. ఏ విధముగా ఉండాలి ?*

**అంశము –1:–**

5. అప్పీలులో నిరూపితమైన వివాదంలో లేని వాస్తవాలు ఏమనగా , తేది.23–06–2002న నేర వాహనము (ట్రాక్టర్ నెం .ఏ.పి.21టి.0726)ను దూరుసు గాను మరియు నిర్లక్ష్యము గాను డ్రైవరు నడిపిన , దాని యజమాని

[2] **1992(2) ALT 155**
[3] **(2011)(4) ALD 804**

మొదటి ప్రతివాది , ఇ.ఎక్స్.బి–1 గా ఉన్న పాలసీగా రెండవ ప్రతివాదితో భీమా చేయబడినది , కల్లూరు మండలం మరియు గ్రామం నివాసి , 40 సం,, వయసు గల , ఏం. నరసింహులు, అను పేరు గల , క్లెయిముదారునిచే నడుపబడిన, నెం.ఏపి.21.టి.5356 గల, ట్రాక్టరును ఢీకొనగా , హక్కుదారుడు రెండు తీవ్రమైన విరిగిన గాయాలకు గురయ్యాడు, (ఇ.ఎక్స్.ఎ–3ప్రకారము వైద్య ధృవ పత్రము మరియు ఇ .ఎక్స్.ఎ–5 ఆసుపత్రి నుండి విడుదల పత్రము ప్రకారము) ఐ.పి.సి. సెక్షన్ 338 క్రింద సి.ఆర్.నెం.74/2002లోని ఇ.ఎక్స్.ఎ–1 గా ఉన్న ప్రథమ సమాచార నివేదిక వలన ఈ ఘటన ప్రస్థావించబడుతున్నది . ఇ.ఎక్స్.ఎ–2 ఛార్జ్ షీట్ మరియు శిక్షపడిన తీర్పు ఇ .ఎక్స్.ఎ–4. ఇ.ఎక్స్.ఎ–3 మరియు పి .5 లైన వైద్య ధృవ పత్రము మరియు ఆసుపత్రి నుండి విడుదల పత్రములకు సంబంధించి పి.డబ్ల్యు–1 క్లెయిమ్ దారుడు మరియు పి .డబ్ల్యు–2 డా,, ధనుంజయుల సాక్ష్యముల నుండి , ద్వైపాక్షిక కోల్లీస్, పగులు, మరియు కుడి వ్యాసార్ధము మరియు ముంజేతి ఎముక యొక్క పగులు , పి.డబ్ల్యు– 1 యొక్క శాశ్వత వైకల్యము 25%గా కాకుండా 10%గా ఉన్నట్లుగా , మరియు అతని నెలసరి సంపాదన రూ .1500/–లుగా తీసుకొనుచూ , మరియు 10.45ను గుణకముగా రూ .18,810/–కు చేరుకొని , మరియు వైద్య ఖర్చులు మరియు చికిత్స కొరకు ఇ.ఎక్స్–6 రసీదులు రూ.1572/– మొత్తము మీద, రూ.23,232/–లను, ప్రతివాదులు నెం.1 మరియు 2లపై కలిపి మరియు విడివిడిగా ప్రధానము చేసినది.

6. శాశ్వత వైకల్యము 10% తీసుకున్నది ఎక్కువ వివాదాస్పదము కానప్పటికీ , ఇవ్వబడిన పరిహారం అన్యాయమైనది మరియు అసంజమైనదని , అప్పీలు యొక్క వాదాంశములను మద్దతుగా హక్కుదారుని గౌరవ న్యాయవాది యొక్క వివాదము మరియు సరైన గుణకం 14ను వర్తింపచేయుట ద్వారా సరైన పరిహారం ఇవ్వవల్సియుండగా, ట్రిబ్యునల్ అతి స్వల్ప మొత్తమును ప్రధానము చేయుట ద్వారా తప్పు చేసినది , మరియు రూ.3000/– కనీస ఆదాయము గాను, దానిని బట్టి భవిష్యత్ ఆదాయము పెంపుతో కలిసి.

7. కేసు యొక్క మూల వాస్తవమూలలో న్యాయమైన పరిహారమును నిర్ణయించుటకు ముందు , పరిపూర్ణమైన పరిహారము నిర్ణయించుట చాలా కష్ట సాధ్యమని పేర్కొనుట సమంజసమే మరియు ఛిద్రమైపోయిన మరియు విచ్ఛిన్నమైన శరీరమును గాని లేక ఎముక చట్రమును గాని డబ్బు తిరిగి యధాస్థితికి తీసుకురాలేదు లేక అనుభవించిన నొప్పికి ఉపశమనము ఇవ్వజాలదని లార్డ్ మోరిస్ పేర్కొనెను .వార్డ్ మరియు జేమ్స్ 4లో, వ్యక్తిగత గాయము కేసులలో నష్టపరిహారాన్ని ఇవ్వడం ప్రాధమికంగా అనుభవము నుండి పోల్చిదగిన సందర్భాలలో అవార్డుల **నుండి పొందిన రూఢియైన** [4] అంకెగా లార్డ్ డెన్నింగ్ గమనించినారు .అందువలన, అవయవమును కోల్పోయిన లేక శాశ్వత వైకల్యమును గాని , ఖచ్చితమైన నిశ్చయముతో భాదితునకు ఎటువంటి కూర్పుతో కూడినది సరిపోవునని పేర్కొనుట కష్టతరమైనది .వ్యక్తి అవయవము కోల్పోవుట లేక దాని యొక్క శ్వాశత వైకల్యమును గానీ డబ్బుతో కొలవజాలము మరియు డబ్బుతో మార్చజాలము .భాధితునకు లేక హఠాన్మరణము వలన ఆయన లేక ఆమె యొక్క చట్టబద్ధమైన వారసులకు కల్గిన కష్టమును తగ్గించుటే దీని ఉద్ధేశ్యము. ఇవ్వబడిన పరిహారము చాలినంతగా లేకపోవుట గాని అసమంజసమైనదిగా గాని అతి హెచ్చుగా గాని తక్కువగా గాని ఉండరాదు .మానవ ప్రాణము యొక్క విలువను లేక అవయము లేక బాధను గాని కొలుచుటకు ఖచ్చితమైన , ఒకే విధమైన నిబంధన ఉండదు మరియు ఖచ్చితమైన లెక్కింపు ద్వారా , నష్టము ఊహించలేము , ప్రతి ఒక్క కేసు యొక్క వాస్తవములు మరియు పరిస్థితులపై పొందవల్సియున్న నష్ట పరిహారము ఆధారపడి యుండును .ఆఫ్ జాన్ ఎల్ జె , చార్లీ రెడ్ హౌస్ మరియు క్రెడిట్ మరియు. టాల్లీ5 కేసులోనష్టపరిహారమును మదింపు చేయుట ఎన్నటికీ ఖచ్చితమైన శాస్త్రము కాదుమరియు అదిముఖ్యముగా అనుభవపూర్వకమైనది.ప్యారీ మరియు క్లేవర్ 6లో డబ్బుతో నొప్పి మరియు భౌతిక పరిణమములను భర్తీ చేయుట కష్ట స్వాధ్యమైనప్పటికీ, కొంత అంచనా లేకుండా ఏ ఇతర ప్రక్రియను, ఆర్థిక మదింపు కష్టతరమైనప్పటికీ, మానవ బాధలను లేక వ్యక్తి గత నష్టములను డబ్బుతో సరిసమానము చేయలేమని గమనించినారు . సర్వోన్నత న్యాయస్థానము ఆర్.డి. హట్టన్ గడి మరియుపెస్ట్ కంట్రల్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ 7లోని పేరా 12లో, ప్రమాద

[4] 1965(1) A11. E.R-563

కేసులలో ఒక ట్రిబ్యునల్ లేక కోర్టు ఎటువంటి పరిహారము నిర్ణయించునో , అది **కొంత అంచనావేయుట , కొంత ఊహాతో ఉన్న పరిగణన,**[5] వైకల్యము స్వభావముతో కూడిన సానుభూతి మిళితమై ఉండునని నిర్ణయించినది .కానీ, పైన పేర్కొన్న అన్ని అంశములను , లక్ష్య పూర్వక ప్రమాణముతో చూడవలెను .అందువలన, మోటార్ ఏక్సిడెంట్లు కల్గిన చాలా కేసులలో , **పరిస్థితుల యొక్క సమగ్రత** [6] పరిశీలించుట ద్వారా , మరణము సంభవించిన కేసులలో పరిహారము సంబంధించి కూడా , కొంత అభిప్రాయము చేరుటకు అంచనా వేయవలెను . ఆధార పడుతున్న వారి నష్టము మరియు అందరు హక్కుదారుల పోషణ , మార్గదర్శకత, ప్రేమ మరియు చిన్న పిల్లల అనురాగము , భార్య సహచర్యము కోల్పోవుట, రవాణా మరియు అంత్యక్రియల వ్యయములు మొదలగునవి గాయపడినచో గాయముల స్వభావము, నొప్పి మరియు బాధ అనుభవించుట , సంపాదన కోల్పోవుట , మరియు ప్రత్యేకించిఏ రకమైన వైకల్యము మరియు తగిలిన గాయముల స్వభావమును **బట్టి**

**సంభవమగు వ్యయము , తీసుకొనవల్సిన వైద్యము స్వభావము వంటి వాహన ప్రమాద**[7] కేసులలో కూడా పరిస్థితుల మొత్తమును పరిశీలించుట ద్వారా, అంచనా వేయవల్సియుండును.

8. పైచట్టపరమైన పక్షము నుండి , వాస్తవిక మూలమునకు వచ్చినట్లయితే , పి.డబ్ల్యు−1 కు కల్గిన ఎముకల పగుళ్లు , దాని వలన కలిగిన 10% శాశ్వత వైకల్యము నిరూపితమైనది , ట్రిబ్యునల్ చే గుర్తించబడినది , కానీ కుంచించబడిన అప్పీలు క్లెయిమ్ , పరిమితం చేయబడిన విస్తరత యొక్క గుణకారం యొక్క గుణకం సరిగా తీసుకొనబడలేదు. హక్కుదారుని ఆదాయాన్ని సహేతుకంగా రూ .3000/−లుగా పేర్కొనవచ్చునని ఈ కోర్టు చెప్పినది,రాజేశ్ మరియు రణబీర్ సింగ్ 8లో సుప్రీం కోర్టు పేరాలో , సరళావర్మ మరియు ఢిల్లీ ట్రాన్స్ స్పోర్టు

[5]1963(2) All.E.R-432
[6]1969(1)A11.E.R –555
[7]1995 ACJ 366(SC)-CA Nos.1799 &1800 of 1989 with SLP(Civil) 4586 of 1989

కార్పోరేషన్9 ను సూచించుచూ తాజా వ్యక్తీకరణలో పేర్కొన్నట్లు గుణకం 14ను స్వీకరించుట ద్వారా దానిపై, భవిష్యత్ అవకాశాల వలన 30% పెంపుదలతో నెలకు రూ.3,900/-లుగా ఉండును. [8][9]

9. పైన పేర్కొన్న వాటికి సంబంధించి, హక్కుదారునకు అర్హత ఉన్న పరిహారం రూ.3900/- పై 10% = నెలకు రూ .390/-X 12 = రూ.4680/-X 14= రూ.65,520/-, నొప్పి మరియు బాధ కొరకు రూ.5000/-, చికిత్స సమయంలో ఆదాయాలు కోల్పోవుట మరియు అటెండర్ ఛార్జీల కొరకు మరియు రవాణా ఖర్చులు కొరకు రూ.5000/- మరియు వైద్య ఖర్చులు మరియు చికిత్స కొరకు రూ . 4,480/- = రూ. 80,000/- మొత్తము అవార్డు కొరకు .టి.ఎన్.ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ మరియు రాజా ప్రియ 10 (పైన పేర్కొన్న) సరళావర్మ కేసులలోని తాజా వ్యక్తీకరణల రీత్యా , ట్రిబ్యునల్ ఇచ్చిన సంవత్సరానికి 9% వడ్డీ వివాదంగా లేదు , రాజేశ్ (పైన పేర్కొన్న) కేసులో తాజా వ్యక్తీకరణ రీత్యా , ట్రిబ్యునల్ ఇచ్చిన 9% **సంవత్సరీక వడ్డీని 7½% సంవత్సరీక వడ్డీగా**[10] **తగ్గించుచూ సవరించబడినది. ఆ ప్రకారంగా, తీర్మానించవల్సిన అంశము-1కి సమాధానము** ఇవ్వబడినది.

**అంశము-2**

10. ఫలితంగా, పరిహారం పరిమాణంపై , ట్రిబ్యునల్ అవార్డును రూ .23,232/-నుండి రూ.80,000/-కు (ఎనభైవేల రూపాయలకు మాత్రమే) పెంచుట ద్వారా అప్పీలు పాక్షికముగా స్వీకరించబడుతుంది. క్లెయిమ్ పిటిషను తేది నుండి నోటీసు పై , 7½% సాలుసరి వడ్డీతో పాటు అందువరకు /డిపాజిట్ వరకు పరిహారం సంయుక్తంగా లేక విడివిడిగా ప్రతివాదులు 1మరియు2, పరిహారం చెల్లించుటకు భాధ్యులు , పిటిషను తేది నుండి , వడ్డీతో సహ ఒక నెల లోపల జమ చేయాలని విఫలమైనచో , హక్కుదారుడు అమలు పర్చి పొందవచ్చును . అటువంటి

[8] 2013 ACJ 1403=(4)ALT-35(SC)
[9] 2009 ACJ 1298.
[10] (2005) 6 SCC 236

జమ లేక అమలు మరియు తిరిగి పొందిన పిదవ , దానిని క్లెయిమ్ దారుడు తీసుకొనుటకు అనుమతించబడును .ఈ అప్పీలులో ఖర్చుల కొరకు ఎటువంటి ఉత్తర్వు లేదు.

– – – – – – – – – – – – – – – – – – – – – – – – – – – – –

**డాక్టర్ బి. శివ శంకర రావు, న్యాయమూర్తి**

తేదీ: 31–10–2013

గమనిక:– ఎల్. ఆర్.కాపీ గుర్తించవలెను.